జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
ఆదివారం | 3 | ఆగస్టు | 2025 ◆ పేజీలు : 6

## పాఠశాలకు బల్లలు, బీరువా పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి.

- సింగరేణి ఆధ్వర్యంలో పాఠశాలకు పలు సామాగ్రి పంపిణీ



**సత్తుపల్లి ఆగస్టు 02 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలో ని కిష్టారం గ్రామంలో గల ప్రాథమిక పాఠశాలకు సింగరేణి సహకారం, సి.ఎస్.ఆర్ నిధులతో పాఠశాలకు బల్లలు, రాక్స్, బీరువాలు కుర్చీలు

మిగతా 2 లో...





## బాలల సదనం పిల్లలందరూ...
# జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి

- చిన్నారులకు ఇస్రో ల్యాబ్ సందర్శనార్థం టూర్ కు ప్రణాళిక సిద్ధం చేయాలి
- బాల సదనంలోని పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్

### జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి :** స్థానిక బాలల సదనంలో ఉన్న పిల్లలందరూ జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.శనివారం ఖమ్మం నగరంలోని బాల సదనంను జిల్లా కలెక్టర్ సందర్శించారు. బాలల సదనంలో సుందరీ కరించిన ప్రాంగణాన్ని, వాలీబాల్, షటీల్ కోర్టు వద్ద ఆడుకునే ప్రదేశంలో రాళ్లు లేకుండా చూడాలని, ఇంకా మిగిలిన పనులను త్వరి తగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.శిశుగృహాలోని పసిపాపలతో కలెక్టర్ కాసేపు సరదాగా గడిపారు. బాలల సదనంకు అర్హులు ఎవరైనా పిల్లల దత్తత కోసం దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వ నిబంధనలను పాటిస్తూ పిల్లలను దత్తత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. శిశు గృహలో సంవత్సరం నిండిన చిన్నారి బర్త్ డే సందర్భంగా చిన్నారితో కలిసి జిల్లా కలెక్టర్ కేక్ కట్ చేశారు.అనంతరం అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి,సి.డబ్ల్యూ.సి చైర్ పర్సన్ భారతరాణి లతో కలిసి కలెక్టర్ బాలల సదనం పిల్లలకు ఆరోగ్య శ్రీ కార్డులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పిల్లలకు ఆరోగ్యశ్రీ కార్డులు అందించడం ద్వారా భవిష్యత్తులో ఏదైనా అనారోగ్య పరిస్థితులు వస్తే ఆసుపత్రిలో మంచి వైద్యం ఉచితంగా అందుబాటులో ఉంటుందని అన్నారు. ప్రభుత్వం 10 లక్షల వరకు వైద్యానికి చెల్లిస్తుందని,ఆరోగ్య శ్రీ కార్డు జీవితాంతం ఉపయోగపడుతుందని అన్నారు.బాల సదనంలో ఉన్న ప్రతి ఒక్క పిల్లవాడికి సంబంధించి డాక్యుమెంట్, ఇతర రికార్డులు జాగ్రత్తగా లాకర్ లో భద్రపర్చాలని అన్నారు.బాల సదనం నుంచి వెళ్ళే సమయంలో పిల్లలకు వారి డాక్యుమెంట్లు పూర్తిగా ఒక ఫోల్డర్ లో పెట్టీ అందించాలని అన్నారు.ప్రతి ఒక్కరి జీవితంలో కష్టాలు ఉంటాయని, వాటిని ధైర్యంగా ఎదుర్కొని పోరాడాలని, మనం భయపడితే కష్టం ఇంకా భయపెడు తుందని, ధైర్యంగా ఉంటే మంచి ఫలితాలు

మిగతా 2 లో...

## మైనర్ బాలుడిని పెళ్లి చేసుకున్న మహిళపై పోక్సో కేసు నమోదు.



**సత్తుపల్లి ఆగస్టు02 (ప్రజా జ్యోతి):** ఓ మైనర్ బాలుడిని గత 4 నెలల క్రితం కిడ్నాప్ చేసి, పెళ్లి చేసుకున్న సంఘటన లో, మహిళపై పోక్సో కేసు నమోదైన సంఘటన శనివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గత 4 నెలల క్రితం ఒక మైనర్ బాలుడిని ఒక మహిళ కిడ్నాప్ చేసి పెళ్లి చేసుకుంది. ఆరోజు బాలుడు తల్లిదండ్రులు తమ బాబు కనిపించడం లేదని ఫిర్యాదు చేయగా,స్టేషన్లో కేసు నమోదు చేశారు. శనివారం వారిని తీసుకువచ్చి నేర స్థురాలుని మెజిస్ట్రేట్ ముందు హాజరపరిచి, రిమాండ్ కు తరలించారు. మైనర్ బాలుడిని తల్లిదండ్రులకు అప్పజెప్పారు.

## జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్




**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** స్థానిక జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించిన రాజీవ్ గాంధీ పంచా యతీరాజ్ సంఘటన్ జిల్లా స్థాయి సమావేశానికి ముఖ్య అతిథిలుగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ (RGPRS) జాతీయ నిర్వాహకులు గంటా వినయ్ నాయుడు రాష్ట్ర సమన్వయకర్త మహ్మద్ జావేద్ హాజరై సమావేశ అనంతరం పత్రికా పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పని చేసిన కార్యకర్తలను గుర్తించడంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయటం జరిగింది దీంట్లో భాగంగా ఎవరైతే కాంగ్రెస్ పార్టీ కోసం నిరంతరం కష్టపడి పని చేసిశారు.కొత్తతర నాయకులుగా తీర్చిదిద్దడానికి ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర మొత్తంలో ఇంప్లిమెంట్ చేయాలని పార్టీ భావిస్తుంది దాంట్లో భాగంగానే ఈరోజు జిల్లాలోని ఇంత పెద్ద

మిగతా 2 లో...

## పాఠశాలకు బల్లలు, బీరువా పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి.



(మొదటి పేజీ తరువాయి...)

సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా శనివారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలలో చదివే విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలతో మంచిగా చదివి,భవిష్యత్తు సుస్థిరంగా ఉంచుకోవాలని అన్నారు. ఉచిత పాఠ్యపుస్తకాలు, స్కూల్ యూనిఫామ్, సన్న బియ్యంతో మధ్యాహ్నం భోజనం వంటి పథకాలు సీఎం రేవంత్ రెడ్డి అందిస్తున్నారని తెలియజేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏర్పడిన 18 నెలల్లోనే ఒక్కో ఎకరానికి రైతుకు 10 నుండి 20 వేల సన్న ధాన్యం పండించిన రైతుకు నేరుగా ఎకౌంట్లోనే జమయింది. అదేవిధంగా కాంగ్రెస్ ఇచ్చిన మాట ప్రకారం ఉచిత విద్యుత్, అర్హత గల ప్రతి కుటుంబానికి నెలకు రూ..800 రూపాయల నుండి 1000 రూపాయల వరకు ఆదా అవుతున్నది. ఫ్రీ బస్ మహిళలు చక్కగా ఉపయోగించు కుంటున్నారు అని,ప్రతి ఇంటికి కచ్చితంగా సంక్షేమ పథకం అందుతుందని నిర్భయంగా చెప్పగలిగేది కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే అని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు మొదటి విడత వచ్చినాయి స్లాబ్ లెవెల్ వరకు నిర్మాణం జరుగుతుందని, ఇంకా 2,3,4 విడతలలో అర్హత గల ప్రతి ఒక్కరికి అందిస్తానని పూర్తి హామీ ఇచ్చారు. రేషన్ కార్డు విషయంలో పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించామని, ఒక్కో మనిషికి 6 కేజీలు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. సోషల్ మీడియాలో సంక్షేమ పథకాలు అందటం లేదని ప్రచారం చేసే వాళ్లకు కూడా సంక్షేమ అందుతూనే ఉన్నదని వారు తెలుసుకోవాలని సూచించారు. కిష్టారం గ్రామంలో గల అంబేద్కర్ నగర్ సైలో బంకర్ వలన ఇబ్బంది పడుతున్న విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క దృష్టికి తీసుకెళ్లాను అని, ఎంత భూమి కావలసి వస్తుంది, సుమారు 150 కోట్ల ప్రాజెక్ట్ కొంచెం టైం తీసుకుని ఆ గ్రామస్తులకు న్యాయం చేద్దామని హామీ ఇవ్వడమే కాకుండా, కాంగ్రెస్ పాలనలో వారికి కచ్చితంగా న్యాయం చేద్దామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి పిఓ నరసింహారావు, ఎం ఈ ఓ నక్కా రాజేశ్వరరావు, ఐ ఎన్ టి యు సి కార్యదర్శి నరుకుల్ల అప్పారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు,కాంగ్రెస్ నాయకులు,సింగరేణి సిబ్బంది ఉన్నారు.

## బాలల సదనం పిల్లలందరూ...

# జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి

(మొదటి పేజీ తరువాయి...)

వస్తాయని అన్నారు.చదువుతో మనకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ప్రభుత్వం అందించే సదుపాయాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి ఎదగాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మంలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు అవసరమైన వసతుల కోసం ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం నగరంలో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ భవనాలను రెనోవేట్ చేస్తూ అక్కడ కౌన్సెలింగ్ చేసేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. బాలల సదనంలోని పిల్లలకు ఇస్రో



ల్యాబ్ సందర్శనార్థం టూర్ వెళ్లేలా ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సి.డబ్ల్యూ.సి.చైర్ పర్సన్ భారత రాణి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాకు మంచి మనస్సు ఉన్న కలెక్టర్ లు రావడం మన అదృష్టం అని అన్నారు. యూ.పి.ఎస్.సి. పబ్లిక్ పరీక్షలో జిల్లా కలెక్టర్ ఆల్ ఇండియా మొదటి ర్యాంకు సాధించారని,కలెక్టర్ ను ఆదర్శంగా తీసుకొని పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు.పిల్లలు జీవితంలో గొప్ప స్థాయికి చేరుకోవాలంటే చదువు ఒక్కటే మార్గమని, బాలసదనంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాగా చదువుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఒక్కరూ సమాజానికి మేలు చేసేలా తయారు కావాలని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి,సి.డి.పి.ఓ., డిసిపిఓ విష్ణువందన,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సమావేశం ఏర్పాటు చేసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

(మొదటి పేజీ తరువాయి...)

సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుంది ఎవరైతే పార్టీ కోసం కష్టపడ్డారు ఎవరైతే పార్టీని అధికారంలో రావడం కోసం నిరంతరం పార్టీ అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టారో వారందరినీ ఖచ్చితంగా గుర్తించి వారిలోని కొత్త నాయకత్వాన్ని తయారు చేస్తామని ఈ సందర్భంగా ఈ నాయకత్వం ద్వారా గ్రామస్థాయి, మండల స్థాయి, నియోజకవర్గస్థాయి, జిల్లాస్థాయి, పార్లమెంటు నియోజకవర్గలస్థాయి నుంచి ప్రతి ఒక్కరిని గుర్తించడంలో ఈ కార్యక్రమం ముందంజలో ఉంటుందని ఈ సందర్భంగా ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ విజయం కోసం మీరందరూ నిరంతరం కృషి చేయాలని దిశా నిర్దేశం చేస్తున్నాము దీన్ని దృష్టిలో పెట్టుకొని పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని ఈ సందర్భంగా మీ అందరికీ తెలియజేస్తున్నాను, స్వర్గీయ రాజీవ్ గాంధీ ఈ కార్యక్రమంలో భాగంగా ఆనాడు రోజ్ గార్ యోజన పథకం,18 సంవత్సరాలకు యువతకు ఓటు హక్కు కల్పించటం లాంటి చారిత్రాత్మక నిర్ణయాలు చేశారని కొనియాడారుఈ కార్యక్రమంలో వీరితో పాటు టి పి సి సి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ,నగర కాంగ్రెస్ కమిటి కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,మేయర్ పునుకొల్లు నీరజ,డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార ముక్తార్, ఏ ఐ సి సి సేవాదళ్ కో ఆర్డినేటర్ చోటబాబా, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై బాలగంగాధర్ తిలక్,మలీదు వేంకటేశ్వరరావు, కమర్తపు మురళీ,పల్లెబోయిన భారతి చంద్రం,మిక్కిలినేని మంజుల నరేంద్ర, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ,పాకాలపతివిజయనిర్మల శేషగిరి, గజ్జల లక్ష్మీ వెంకన్న, రావూరి కరుణ సాయిబాబు,జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న, జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయికుమార్, సయ్యద్ గౌస్,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, నగర కాంగ్రెస్ అనుబంధ సంఘ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, షేక్ అబ్బాస్ భేగ్, నరాల నరేష్ , మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావుమరియు జిల్లా లోని బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు, మాజి జడ్పీటీసీ లు, మాజి యం పి టి సి లు, మాజి కౌన్సిలర్ లు, ప్రస్తుత మాజి కార్పొరేటర్లు, డివిజన్ అద్యక్షులు, అనుబంధ సంఘ మండల అద్యక్షులు , ముఖ్య నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## తుమ్మలపల్లి లో ఘనంగా ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు

- తల్లిపాలే బిడ్డకు శ్రీ రామ రక్ష
- అంగన్వాడి సూపర్వైజర్: మల్లేశ్వరి

**పెనుబల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో శనివారం ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో అంగన్వాడి సూపర్వైజర్ మల్లేశ్వరి ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మల్లేశ్వరి మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి, కాన్పు జరిగిన వెంటనే సాధ్యమైనంత త్వరగా బిడ్డకు పాలు పట్టించాలని, ఈ ముర్రుపాలు తాగడం వలన బిడ్డకి వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుందని, జీవితాంతం ఆరోగ్య కరమైన సమస్యలు రావని, బిడ్డకు మొదటి టీకా అంటే ముర్రుపాలు పట్టించడమే. ముర్రుపాలు తాగించిన ప్రతి బిడ్డకి నిమోనియా, జలుబు, దగ్గు, నీళ్ల విరోచనాలు ఇలాంటివి తట్టుకొనే శక్తి ఎక్కువగా ఉంటుంది. ఆరు నెలల





వరకు బిడ్డకు కేవలం తల్లిపాలే పట్టించాలి. ఆరు నెలల నిండిన తర్వాత బిడ్డకు అనుబంధ ఆహారం మొదలు పెట్టాలి. అనుబంద ఆహారంతో పాటు తల్లిపాలను కూడా కొనసాగించాలి. బిడ్డకు పాలుపట్టే విధానం గురించి అవగాహన కలిగించారు. అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం గుడ్లు తప్పనిసరిగా బిడ్డకు తినిపించాలి. గర్భిణీ స్త్రీలందరూ కూడా అంగన్వాడీ కేంద్రంలోనే భోజనం చేయాలని, ప్రతిరోజు ఐరన్ టాబ్లెట్లు వేసుకోవాలని నెల నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకొని రక్తం తక్కువగా ఉన్న వారికి ఐరన్ సుక్రోజ్ ఇస్తారన్నారు. ప్రతి ఒక్కరు కూడా గవర్నమెంట్ హాస్పిటల్ లోనే డెలివరీ చేయించుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమాలలో సూపర్వైజర్ మల్లేశ్వరి, సెక్రటరీ కృష్ణ, ఏఎన్ఎం మంగతాయారు, నాగమణి, ఆశా వర్కర్ జ్యోతి, అంగన్వాడీ టీచర్ జే పద్మావతి, తిరుపతమ్మ, ఆయా సుజాత మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## వివాదాస్పదంలో ఉన్న పోడు భూమి సర్వే

**పెనుబల్లి, ఆగస్టు 02 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండల పరిధిలోని తాళ్లపెంట ఈస్ట్ బీట్ లింగగూడెం బీట్ పరిధిలోని అటవీ భూమిలో లింగగుణం గ్రామానికి చెందిన కొందరు గ్రామస్తులు పోడు వ్యవసాయానికి ప్రయత్నిస్తుండగా కొంత కాలంగా అటవీ అధికారులు వారిని అడ్డుకుంటున్నారు. దీంతో వివాదం నెలకొంది. ఈ నేపథ్యంలో శనివారం పోలీసుల సమక్షంలో ఫారెస్ట్, రెవెన్యూ అధికారుల జాయింట్ సర్వే జరిగింది. ఈ సర్వేలో ఫారెస్ట్ అధికారులు అట్టి పోడు వ్యవసాయానికి ప్రయత్నిస్తున్న భూమిని సర్వే నిర్వహించి ప్రభుత్వ భూమిగా నిర్ధారించారు.వాటిని రెవెన్యూ అధికారులు సమీక్షించి ఇది రిజర్వుడ్ ఫారెస్ట్ అని తెలిపారు. రైతుల వద్ద ఈ భూమికి సంబంధించిన పట్టా కానీ, గత 20 సంవత్సరాల నుండి ఇక్కడ పోడు వ్యవసాయం చేస్తున్నట్లుగా ఏదైనా ఆధారాలు ఉంటే అధికారులకు సమర్పించాలని రెవెన్యూ అధికారులు పోడు వ్యవసాయదారులకు తెలిపారు. దానికి పోడు వ్యవసాయదారులు నాలుగు రోజుల సమయం అడిగారు. దీంతో జాయింట్





సర్వే జరిగిన విషయంలో తీర్పు వచ్చేవరకు పోడు వ్యవసాయదారులు కానీ అటవీ అధికారులు కానీ భూమిలో ఎలాంటి కార్యకలాపాలు చేయరాదని పోలీసు వారు సూచించారు. దీన్ని ఇరువర్గాల వారు అంగీకరించారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఫారెస్ట్ రేంజ్ అధికారి ఉమా, వీఎం బంజర్ ఎస్ఐ కే వెంకటేష్, రెవెన్యూ సర్వేయర్ ఈశ్వరి, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు మరియు పోలీస్ ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల నడుమ ఎన్.ఆర్.ఐ తార పుట్టినరోజు వేడుకలు

- పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేసిన తార.



**సత్తుపల్లి ఆగస్ట్02(ప్రజా జ్యోతి)** ప్రభుత్వ విద్యార్థుల నడుమ ఓ ఎన్.ఆర్.ఐ పుట్టిన రోజు వేడుకలను వారి తాత, అమ్మమ్మ గాదె నరసింహా రెడ్డి అరుణ, తాతయ్య నాయనమ్మలు చాడ కొమురు రెడ్డి, దేవేంద్ర లు నవ చైతన్య స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను శని వారంఘనంగ నిర్వహించారు. వారి కుమార్తె, అల్లుడు చాడ స్రవంతి, నిఖిల్ (అమెరిక ) ల ఏకైక కుమార్తె తార (ఎన్ ఆర్ ఐ) 2వ జన్మదిన వేడుకలను మండల పరిధిలోని బాచారం ప్రాథమిక పాఠశాలలో నవ చైతన్య స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగ నిర్వహించారు. ఈ సంద ర్భంగా నవ చైతన్య స్వచ్ఛంధ సేవా సంస్థ అధ్యక్ష కార్యదర్శులు గాదె నరసింహా రెడ్డి, తోట కిరణ్ లు మాట్లాడుతూ మారుమూల గిరిజన ప్రాంతాల విద్యార్థులకు కనీస సౌకర్యాలు కల్పిస్తూ వారి విద్యాభి వృద్ధి కి దోహదపడుతున్నట్లు తెలిపా రు.ఈ సందర్భంగా విద్యార్థులకు అవ రసమైన సుమారు రూ.5 వేల విలువ గల బ్యాగ్ లు, పలకలు, బలపాలు అందజేశారు. వారి మధ్యనే తన మను మరాలు తార జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రధాన కార్యదర్శి తోట కిరణ్, హెచ్ ఎం సత్తార్, విశ్రాంత హెచ్ ఎం ఐ వెంకటేశ్వర రావు, అంగన్వాడీ టీచర్ హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ కి మనుగడ ఉండదు

- మండేపూడి శ్రీనివాసరావు.





**కారేపల్లి, ఆగస్టు 2, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల తెలుగుదేశం పార్టీ సమావేశం మండల పార్టీ అధ్యక్షుడు మండేపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన మండల కేంద్రమైన కారేపల్లి లోని మండేపూడి శ్రీనివాసరావు స్వగృహంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో తెలుగుదేశం పార్టీ ఎంటర్ అయితే టిఆర్ఎస్ కి మునగడ ఉండదని ఉద్దేశంతో కేసీఆర్, కేటీఆర్, హరీశ్రావులు చంద్రబాబు పై బనకచర్ల విషయంలో ప్రాంతీయవాదాన్ని రెచ్చగొట్టే విధంగా మాట్లాడటం సభబు కాదని, గోదావరి జలాలు తెలంగాణ దాటి ఆంధ్రాలో సముద్రంలో పోయే నీటిని మాత్రమే బనకచర్లకు మళ్ళించేందుకు ఆంధ్ర ప్రభుత్వం ప్రయ త్నిస్తుందని ఇందులో తెలంగాణకి ఎటువంటి నష్టం లేదని ఆయన అన్నారు. గతంలో కేసీఆర్ ,అధికారంలో ఉన్నప్పుడు జగన్, కెసిఆర్ ఇద్దరు కలిసి ప్రతి సంవత్సరం గోదావరిలో 3000 టీఎంసీల వరద నీరు వృధాగా సముద్రంలో వెళ్తుందని ఈ వృధా నీటితో రాయలసీమని రత్నాల సీమ చేస్తానని ప్రకటిం చినటువంటి కేసీఆర్ ఇవాళ ప్రభుత్వం మారేసరికి ద్వంద వైఖరి ప్రదర్శిస్తూ తెలంగాణ నీటిని ఆంధ్ర తోసుకెళ్తుందని ప్రాంతీయవాదాన్ని రెచ్చగొట్టి మళ్లీ అధికారంలోకి రావాలని ప్రయత్నం చేయటాన్ని తెలుగుదేశం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పేర్కొన్నారు. మాట్లాడితే రేవంత్ రెడ్డి చంద్రబాబు శిష్యుడు అని తెలంగాణకి అన్యాయం చేస్తున్నారని పదేపదే చెప్తున్నటువంటి కెసిఆర్ , చంద్రబాబు బాబు శిష్యుడు కాదా, కెసిఆర్ ది తెలుగుదేశం పార్టీ కాదా అని మేము అడుగుతున్నాం. మీరు అధికారంలో ఉన్నప్పుడు జగన్ మీరు కలిసి లేరా అని ప్రశ్నిస్తున్నాం. అలాంటప్పుడు రేవంత్ రెడ్డి, చంద్రబాబు బాబు ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులుగా వారి వారి రాష్ట్రాల అభివృద్ధి కోసం పాటుపడితే తప్పేంటని ప్రశ్నిస్తాన్నాం అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థల విషయంలో తెలుగుదేశం పార్టీ పోటీ చేసే విషయమై అందరూ కూడా రాష్ట్ర పార్టీ తీసుకుని నిర్ణయానికి కట్టుబడి ఉంటమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు తాళ్లూరి అప్పారావు , ఆర్ఎం రామయ్య , ఏనుకూరు మండ లాధ్యక్షులు జాస్తి జనార్ధన్, సింగరేణి మండల కార్యదర్శి చిర్రాభద్రయ్య , జిల్లా యువత గంగరబోయినశ్రీనివాసరావు, కొండలరావు, దద్దుకూరి వెంకటేశ్వ ర్లు, పెద్దమ్మ సత్యం, లక్ష్మీనారాయణ, రాయల సీతయ్య, అజ్మీరా బద్రు, సాయిని నరసింహారావు, సైదయ్య, నూకల నగేష్, కొత్త తిరపయ్య, సక్రు, శేషయ్య, నాగేశ్వరరావు, రామకృష్ణ, శ్రీహరి, రాజు, యేసు రత్నం, వెంకటేశ్వర్లు, ముత్తారం, వెంకయ్య, ఆళ్ల సత్యనారాయణ, వట్టం సూర్యం, మాధవరావు, గోపి, హున్య, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

# నా తండ్రి అడుగు జాడల్లో నడవడం గర్వ కారణంగా ఉంది

- తండ్రి మర్రివెంకయ్య వర్ధంతి వేడుకల్లో మాజీ సర్పంచ్ తిరుపతిరావు



**బోనకల్,ఆగస్టు02,(ప్రజాజ్యోతి) :** ఆళ్లపాడు గ్రామ మాజీ సర్పంచ్ మర్రి తిరు పతిరావు తండ్రి కామ్రేడ్ మర్రి వెంకయ్య వర్ధంతి వేడుకలను శనివారం సిపిఎం గ్రామశాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,గ్రామ మాజీ సర్పంచ్ మర్రి తిరు పతిరావు,నాయకులు వారి స్థూపానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, అదేవిధంగా వెంకయ్య అన్నదమ్ముల స్థూపాలకు కూడా పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం మర్రి తిరుపతిరావు మాట్లాడుతూ ఆళ్లపాడు గ్రామంలో కామ్రేడ్ మర్రినాగయ్య,కోటయ్య,వెంకయ్య,చంద్రయ్యల్లని గ్రామ ప్రజలు స్ఫూర్తిగా తీసుకోవాలని,వీరు నలుగురు అన్నదమ్ములు ఎల్లప్పుడూ పార్టీ కోసమే పని చేస్తూ,ఎన్ని అడ్డంకులు ఎదురైన నమ్మిన పార్టీని వీడకుండా కమ్యూనిస్టు సిద్ధాంతాలను ముందుకు తీసుకోవడంలో ముఖ్య పాత్ర వహించా రాని పేర్కొన్నారు,ఇప్పటికీ తమ కుటుంబం మొత్తం వారి స్ఫూర్తితో పార్టీ అడు గుజాడల్లో నడవడం గర్వకారణంగా ఉందని తెలియజేశారు,అనంతరం వారికి జోహార్లు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ గ్రామశాఖ కార్యదర్శి బండి నాగేశ్వరరావు,శాఖ సభ్యులు,బుంగ ఆంజనేయులు,బండి పుల్లయ్య,షేక్ ఉద్దండు సాహేబు,ఖాసిం సాహేబు,షరీఫ్,రామారావు,అల్లిక కబ్బయ్య,మం దసోమయ్య,ఎస్ఎఫ్ఐ నాయకులు మర్రి సాయికుమార్,ఆర్టీసీ యునియన్ నాయకులు షేక్ నాగులు మీర,మర్రి సత్యం కుటుంబ సభ్యులు పాల్గొనారు.

# పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక పెండింగ్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి అన్నారు.ఎర్రుపాలెం మండలం తహసిల్దార్ కార్యాలయాన్ని అదనపు కలెక్టర్,శనివారం సందర్శిం చారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి శ్రీనివాస్ రెడ్డి ములుగుమాడు రీ సర్వే ప్రక్రియ, రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన భూ సమస్యల దరఖాస్తుల స్థితిగతులు, భూ భారతి పోర్టల్ తదితర అంశాలపై చర్చించి పలు సూచనలు చేశారు. రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులపై నోటీసులు జారీ చేసి భూ భారతి చట్టం నిబంధనల ప్రకారం వాటి పరిష్కారానికి కృషి చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషా శారద, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ హై స్కూల్

- విద్యార్థుల వైద్య సంరక్షణ కోసం వైద్యాశాల సౌకర్యం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక శ్రీ కృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల వైద్య సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన (ఇన్ఫర్మేరీ రూమ్) వైద్యాశాల గదిని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలసి స్కూల్ చైర్ పర్సన్ నిష్టాశర్మ ప్రాభిం చారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పాఠశాలలో నాణ్యమైన విద్యకోసం అందిస్తున్న సదుపాయాల తో పాటుపాఠశాల సమయంలో చిన్న గాయాలు, ఆకస్మిక అనారో గ్య సమస్యలు, మెడికల్ అత్యవసర పరిస్థితులలో విద్యార్థులు ప్రాథమిక వైద్య సహాయం పొందే ముఖ్యమైన సౌకర్యాన్ని స్కూల్ అవరణలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కుమారస్వామి,. ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు,యూనిట్ డాక్టర్ వేణుమాధవ్,స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# సేవలు తో పాటు, ప్రజా ఉద్యమాలు చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే

- నున్నా నాగేశ్వరరావు, కొల్లి సత్యనారాయణ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రజలకు అందుబాటులో వుండే విధంగా ప్రజలకు ఉచితంగా సేవలు అందించడంతో పాటు ప్రజా ఉద్యమాలు కూడా చేసేది కేవలం కమ్యూనిస్టులు మాత్రమే అని సిపిఎం పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐలూ ఆల్ ఇండియా నాయకులు కొల్లి సత్య నారాయణ తెలిపారు.సిపిఎం పార్టీ ఖమ్మం టూ టౌన్ కమిటీ, మరియు బివికె ఆధ్వర్యంలో జరిగే ప్రతి నెల నెలా ఉచిత మెడికల్ లో భాగంగా శనివారం మంచికంటి పంక్షన్ హల్ లో జరిగిన సభలో వారు మాట్లాడారు. ప్రతి నెలా తప్పకుండా గత ఎనిమిది సంవత్సరాలుగా నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపు జిల్లా వ్యాప్తంగా పేదలకు, మధ్యతరగతి ప్రజలకు ఉపయోగపడే విధంగా అందుబాటులో వుందని, ఉచిత మెడికల్ క్యాంపులు నిర్వహణ కూడా ప్రజా ఉద్యమాలు లాంటివి అని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, ఐలూ నాయకులు కొల్లి సత్యనారాయణ తెలిపారు.మనిషిజీవితంలో ఆరోగ్యం కాపాడుకోవడం ఒక ముఖ్యమైన బాధ్యత అని, నేటి నాగరిక సమాజంలో ఫాస్ట్ ఫుడ్ ఫలితంగా తక్కువ వయసులోనే బిపి షుగర్ తదితర అనారోగ్య సమస్యలు మనిషిని చుట్టుముట్టి తున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. అనారోగ్యం బారిన పడకుండా తగు చర్యలు తీసుకోవాల్సిన వుందని పేర్కొన్నారు. మనిషి కి చదువు,ఆరోగ్యం వుండటం ద్వారా మంచి సమాజం ఏర్పడుతుంది అని తెలిపారు. మెడికల్ క్యాంపు లో మరింతగా రానున్న కాలంలో వైద్య సేవలు అందించడం కోసం తగిన ప్రయత్నాలు నడుస్తున్నాయి అని, ఈ నేపథ్యంలో ఈ ఉచిత క్యాంపు నిర్వహణ మరింతగా మెరుగు పరచడానికి వైరా రోడ్ లో జనరిక్ మెడికల్ షాపు ప్రారంభం చేసినట్లు తెలిపారు. ఇక్కడ అన్ని రకాల జనరిక్ మందులు తక్కువ ధరలో వస్తాయి అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా బిపి, షుగర్, ఫిట్స్ కంటి పరిక్షలు, చెవి, ముక్కు గొంతు పరిక్షలు పరిక్షలు ఉచితంగా నిర్వహించారు. అనంతరం బిపి ,షుగర్, ఫిట్స్ కు నెలకు సరిపడా మందులు అందించారు.ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ ఉపాధ్యక్షుడు జీ వై నరేష్ ,పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, ప్రముఖ డాక్టర్లు నియాజ్ ,షమా ఫిర్ దౌస్ ,రాకేష్,సి.భారవి,కొల్లి.అనుదీప్, పి సుబ్బారావు, జి రాజేష్ ,వెంకట్ రెడ్డి, బోడేపూడి విజ్ఞాన కేంద్రం నాయకులు వై.శ్రీనివాసరావు,బోడపట్ల.సుదర్శన్ ,పి సుబ్బారావు,రామారావు,పి.వాసు, అఫ్జల్, జె వెంకన్న బాబు, సిహెచ్ భద్రం,మల్లికార్జున్ రెడ్డి,పి.నాగేశ్వరరావు , వెంకటేశ్వర్ల,పి శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

## కలుపు కీటకాల నివారణకై రైతులకు అవగాహన సదస్సు



**కల్లూరు ఆగస్టు 02 (ప్రజా జ్యోతి) :**వరి సాగులో వెడల్పు ఆకు గడ్డి జాతి మొక్కలు మరియు కీటకాలు నివారణకై రైతులకు అవగాహన కల్పించిన సిన్ జింటా ఫెర్టిలైజర్ కంపెనీ ఫీల్డ్ మార్కెట్ మేనేజర్ ప్రశాంత్ వివరించారు. శనివారం కల్లూరు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ కృష్ణ మాంగో గార్డెన్ లో చంద్రుపట్ల, లింగాల, విఎన్ తండా, రంగం బంజర్, పాయపూర్, గ్రామ పంచాయతీ రైతులకు కలుపు నివారణ తెగులు నివారణకై అవగాహన కార్య క్రమానికి శ్రీకారం చుట్టారు.

**కలుపు నివారణ:**–వరి యాజమాన్య పద్ధతిలో రైతులు వరి నాటిన ఐదు రోజుల నుండి పది రోజులలో కలుపు నివారణకు అల్టెస్సియా, బాలర్కి, ఇసుకలో కలిపి చల్లు కోవాలని సూచించారు.

**తెగుళ్లు నివారణ :**–రిఫలెక్ట్ టాప్,సెగ్యురిస్ ఏవో, రసాయనాలతో పిచికారి చేయాలి మరియు వెస్టోరియా అనే దోమ నివారణ మందుల గురించి అవ గాహన కల్పించడం జరిగింది. వీటి వాడకంతో వరిలో అధిక దిగుబ డులు పొందవచ్చునని ఫీల్డ్ మేనేజర్ రోహిత్ రెడ్డి అన్నారు, రైతులు పలు అంశ ముల పై అధికారుల సూచనల మేరకు పాటించాల్సిన పద్ధతులను వేయవలసి న దశల వారి మందులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ సిబ్బంది భాస్కర్, ముక్తేశ్వరరావు, రైతులు కోమ్మినేని నాగేశ్వరరావు, వల్లభ నేని రవి, భూక్య నరసింహారావు, మాలోతు సత్రియ, తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజా సేవలోనే జె ఎస్ ఆర్ ట్రస్ట్

- ట్రస్ట్ చైర్మన్ జాస్తి శ్రీనివాసరావు



**కల్లూరు 02 (ప్రజా జ్యోతి) :**కల్లూరు మండలం చంద్రుపట్ల మరియు రఘు నాథ గూడెం గ్రామపంచాయతీ సిబ్బందికి నూతన వస్త్రాలు అందించటం జె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ జస్ట్ జాస్తి శ్రీనివాసరావు గొప్ప మనసున్న మాన వతావాది అని జొన్నలగడ్డ లక్ష్మణరావు అన్నారు. శనివారం చంద్రుపట్ల మరియు రఘునాథ గూడెం గ్రామాల గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బం దికి జె ఎస్ ఆర్ ట్రస్టు ద్వారా నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. జే ఎస్ ఆర్ ట్రస్ట్ నిర్వాహకులు జాస్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ సమాజంలో మదర్ థెరిస్సా సేవే ఆదర్శమని ఆ అడుగు జాడల్లో జె ఎస్ ఆర్ ట్రస్ట్ ద్వారా సేవ చేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు తూము నరసింహారావు, విజయ దాసు, వైకుంఠ బాబురావు, గ్రామపంచా యతీ సంఘం మండల అధ్యక్షులు మాగంటి రాజశేఖర్, అం గన్వాడి టీచర్లు వి. పద్మ, కె. యశోద, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## చంద్రకళ జ్ఞాపకార్ధం విద్యార్థులకు భోజన ప్లేట్లు పంపిణీ



**కల్లూరు ఆగస్టు 02 (ప్రజా జ్యోతి) :**కల్లూరు పట్టణంలో అంబేద్కర్ నగర్ చెందిన నారుమళ్ళ చంద్రకళ ఇటీవల మృతి చెందినారు. ఆమె జ్ఞాపకార్ధంగా కుటుంబ సభ్యులు నారుమళ్ళ బాబురావు గ్రామంలో ఎం పీ పీ ఎస్ స్కూల్లో చదువుతున్న చిన్నారులకు మధ్యాహ్న భోజన ప్లేట్లను శనివారం పంపిణీ చేసినారు. మధ్యాహ్న భోజన ప్లేట్లు అందించిన నారుమళ్ళ బాబురావు కు విద్యార్థుల కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపా ధ్యాయుడు బాలాజీ, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు రామానుజాచార్యులు, రఘు, షబానా బేగం, లావణ్య, స్ఫూర్తి ఫౌండేషన్ ప్రతినిధి వరకా రామారావు, వాలంటీర్స్ ఉబ్బన నాగరాజు, ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, విద్యార్థులు పాల్గొన్నారు.

# భూభారతి భూమి హక్కుల చట్టంపై అవగాహన సదస్సు

**కారేపల్లి, ఆగస్టు 2, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని అప్పాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో గల రైతు వేదిక నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు మేలును కోరి ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన భూభారతి భూమి హక్కుల చట్టం పై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్, భారతి రూపకర్త భూమి సునీల్ కుమార్, వ్యవసాయ కమిషనర్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత పాలకులు ధరణి పేరుతో ఈ రాష్ట్రాన్ని భూస్వాముల పాలు చేశారు. సామాన్య రైతుకి అన్యాయం చేశారు. రాష్ట్రంలో ప్రజా పాలన వచ్చిన తర్వాత ఎంతో ప్రతిష్టాత్మకంగా న్యాయ వాదులతో, రైతు సంఘం నాయకులతో చర్చించి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చారు. ఈ చట్టం ద్వారా ప్రతి



రైతుకు, ప్రతి భూమి ఉన్న వ్యక్తికి హక్కులతో పాటు రక్షణ కల్పిస్తుందని వారన్నారు. భూమికి సంబంధించిన ఏ చిన్న లోటుపాట్లు ఉన్న రైతులు, భూమి దారులు ఈ భూభారతి చట్టం ద్వారా పూర్తి హక్కులు పొందుచ్చని వారు వివరించారు. ఈ చట్టం ద్వారా నాణ్యమైన విత్తనములు పొందే హక్కు, నాణ్యతలేని విత్తనాలతో నష్టం జరిగితే నష్టపరిహారం పొందే హక్కు ఉంటుంది. ప్రతి నీటి చుక్క ఎంతో విలువైంది అందుకు వాల్టా చట్టం అమలవుతుందని, ప్రభుత్వ మార్గదర్శకాల ద్వారా బ్యాంకులు రైతులకు పంట రుణాలు ఇవ్వడం జరుగుతుంది . పంటలకు భీమా సౌకర్యం వల్ల రైతుకు ఎంతో ధీమా కలుగుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఏ. రమేష్, ఎంపీడీవో ఎం రవీంద్ర ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి బట్టు అశోక్ కుమార్, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్ నరసింహారావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు, అడ్డగోడ ఐలయ్య, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, మాజీ ఎంపీపీ భానోత్ దేవుల నాయక్, ఇమ్మడి తిరుపతిరావు, మల్లెల నాగేశ్వరరావు, మేదర తోని, రాజా, గూగు లోత్ బిముడు, బానోత్ హీరాలాల్, ధారావత్ వినోద్ నాయక్ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలి

- డి ఎల్ పి ఓ రాంబాబు



**కారేపల్లి, ఆగస్టు 2, ప్రజా జ్యోతి:**సింగరేణి, కామేపల్లి ఉమ్మడి మండలాల పంచా యతీ కార్యదర్శుల సమావేశాన్ని సింగరేణి మండల పరిషత్ కార్యాలయం నందు శనివారం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సమావేశానికి డిఎల్పిఓ రాంబాబు ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పన్ను వసూళ్లు డిసెంబర్ నెల చివరినాటికి 100% వసూళ్లు చేయాలి, అదేవిధంగా వర్షాకాలం మొదలైనందున సీజనల్ వ్యాధులు రాకుండా నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి అట్టి నీరును బయటికి పంపించే మార్గం ఉన్నట్లయితే ఆ నీరుని తొలగించాలని లేదా అట్టి నీరు నందు ఆయిల్ బాల్స్, తిమోస్ పాస్ చల్లించాలని సూచించారు. అదేవిధంగా రోడ్డు వెంట ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని ఆదేశించారు. గ్రామాలలో ప్రజలు జ్వరాల బారిన పడిన వారిని గుర్తించుటలో ఆశాలు, అంగన్వాడీల సహాయ సహకారాలు తీసుకొని వారికి వైద్యం అందె విధంగా చర్యలు గైకొనాలని తెలిపారు. రోజు విడిచి రోజు ఆశాలు అంగన్వాడీలు గ్రామపంచాయతీ సిబ్బంది, వివోఏలు తో ఇద్దరిద్దరితో టీంలు ఏర్పాటు చేసి డ్రైడే కార్యక్రమాలు నిబద్ధతతో చేయాలని ఆదేశించడం జరిగింది. అదేవిధంగా గ్రామ పంచాయతీల ఎన్నికలకు సంబంధించిన వివరాలు స్టేట్మెంట్లు గ్రామ పంచాయతీల వారీగా, వార్డుల వారీగా జాగ్రత్తగా చేయాలని కార్యదర్శులకు సూచించారు. ఈ సమావేశంలో తిరుమలాయపాలెం, సింగరేణి, కామేపల్లి మండల పంచాయతీ అధికారులు సూర్యనారాయణ, రవీంద్ర ప్రసాద్, ప్రభాకర్ రెడ్డి రెండు మండలాల కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఓబుల్ రావు బంజర్ కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక



**కల్లూరు ఆగస్టు 02 (ప్రజా జ్యోతి) :** కల్లూరు మండల పరిధిలోని ఓబుల్ రావు బంజర గ్రామపంచాయతీలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాఘమయి దయానంద్ ఆదేశాలతో మాలోత్ నరసింహ మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ కాం గ్రెస్ నాయకుల మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు వైకుంఠపు శ్రీనివాసరావు, ముచ్చవారం గ్రామ కమిటీ అధ్యక్షుడు పుల్లారావు, సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షుడ:–యరమల.సత్యనారాయణ రెడ్డి, ఉపాధ్యక్షుడు :–భూక్య కృష్ణ, ప్రధాన కార్యదర్శి:– భూక్య కృష్ణకోశాధికారి:– బోడ పుల్లారావు **కార్యవర్గ సభ్యులు:–16**ఓబుల్ రావు బంజర కాంగ్రెస్ నాయకులకి మరియు గ్రామ కమిటీకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ విజయకుమార్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పి ఎస్ ఆర్ రోడ్ అభివృద్ధికి నిధులు

- మేయర్ నీరజ పూనుకోలు నీరజ




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం నగరం గాంధీ చౌక్ లోని పిఎస్ఆర్ రోడ్డు అభివృద్ధికి,మౌలిక వసతులకు నిధులు మంజూరు చేస్తున్నామని తద్వారా పీఎస్ఆర్ రోడ్డు, మూడవ పట్టణ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని ఖమ్మం నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు.ఖమ్మం నగరం గాంధీ చౌక్ లోని పీఎస్ఆర్ రోడ్లు నగరపాలక సంస్థ మేయర్ నీరజ తో పాటు అధ్యక్షులు ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గం కో–ఆర్డినేటర్, మూడవ పట్టణ యర్రం బాలగంగాధర్ తిలక్,ఏసీపీ టౌన్ ప్లానింగ్ అధికారి వసుంధర టౌన్ ప్లానింగ్ అధికారులు పర్యటించారు. స్థానికుల నుంచి వినతి పత్రాలను స్వీకరించిన మేయర్ పరిశీలించి సానుకూలంగా స్పందించారు. ప్రజల విజ్ఞప్తి మేరకు వ్యక్తిగత ఆస్తులకు నష్టం వాటిల్లకుండా విస్తరణ పనులను చేపట్టనున్నట్టు వెల్లడించారు.డ్రైన్ టు డ్రైన్ రోడ్డును విస్తరించి, డ్రైన్ ల నిర్మాణం,ఇరువైపుల మంచినీటి పైపులను వేస్తున్నట్లు ఆమె తెలిపారు. ప్రత్యామ్నాయ రోడ్ల ను,మార్గాలను కూడా పరిశీలించి అభివృద్ధి పనులు చేపట్టేం దుకు చర్యలు చేపట్టాలని ప్రజలు చేసిన విజ్ఞప్తిని పరిశీలిస్తా మని మేయర్ హామీ ఇచ్చారు.ప్రజల పక్షాన నిలిచినందుకు సంతోషం గా ఉం దని స్థానికులు మేయర్ నీరజ కు యర్రం బాలగంగాధర్ తిలక్, అధికారులకు స్థాని కులు కృతజ్ఞ తలు తెలియజేశారు.ఇది ఇలా ఉండగా పీఎస్ఆ ర్ రోడ్డు 35,36 డివిజన్లో రోడ్డు విస్తరణ పనుల వలన కుటుంబాలకు జరిగే ఆస్తి, ఆర్థిక నష్టాల ను,ప్రత్యామ్నాయ మార్గాలను సూచిస్తూ అధికారులకు విన్నవించిన నేపథ్యం లో స్పందించిన మేయర్ కి నగరపాలక సంస్థ ఉన్నతాధికారులందరికీ ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఖమ్మం త్రి టౌన్ ఏరియా కాంగ్రెస్ కోఆర్డినేటర్ యర్రం బాల గంగాధర్ తిలక్ కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్ధ్య అంశాలపై చర్చించిన ఎంపీడీవో సురేష్ బాబు




**తల్లాడ, ఆగస్టు 2 (ప్రజా జ్యోతి) :** స్థానిక తల్లాడ మండల పరిషత్ కార్యాల యంలో ఎండిఓ సురేష్ బాబు ఆధ్వర్యంలో మండల పంచాయతీ సెక్రటరీలతో రివ్యూ మీటింగ్ నిర్వహించారు. ఈ మీటింగ్ లో పి ఎం ఏ వై, సెక్రటరీల అటెం డెన్స్, పంచాయతీలలో పారిశుద్ధ్య అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సురేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్క పంచాయతీ సెక్రటరీ అటెండెన్స్ విషయంలో ఆలస్యం చేయకూడదని, స్థానిక ఎన్నికల ఓట్ల పరిశీలన పనులు త్వరితగతం చేయాలని, పి ఎం ఏ వై సర్వే ని వేగవంతం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీలు , డేటా ఎంట్రీ ఆపరేటర్లు, పాల్గొన్నారు.

# ఏకగ్రీవంగా ఎన్నికైన శివ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్

- అధ్యక్షుడు సిహెచ్ ప్రభాకరరావు



G.జగన్నాథ రావు (గౌరవ అధ్యక్షులు) CH.ప్రభాకర రావు (అధ్యక్షుడు) D.సింధు (ఉపాధ్యక్షులు) B.శ్రీధర్ (ప్రధాన కార్యదర్శి) M.రాము (కోశాధికారి)

**సత్తుపల్లి ఆగస్టు02(ప్రజా జ్యోతి):** సత్తుపల్లి మున్సిపాలిటి కాకర్లపల్లి రోడ్ లో గల 5వ వార్డుకు చెందిన శివ సాయి నగర్ గత 20 సంవత్సరములుగా అభివృద్ధికి నోసుకోక అనేక రకాలైన సమస్యలతో కొట్టుమిట్టా డుతుంది. ప్రధానంగా డ్రైనేజ్ సమస్య చాలా కాలంగా కాలనీలో ఉన్న మురికినీరు నకు పారుదల లేక ఇండ్ల ఆవరణలోనే డ్రైనేజీ నీళ్లు నిలిచి ఉండటం వల్ల దోమలు పెరిగి చిన్నపిల్లలతో సహా పెద్దవారు,ముసలి వారు కూడా అనేక రకాల వ్యాధులకు గురై బలైపోతున్నారు. ఇప్పటివరకు శివ సాయి నగర్ ను పట్టించుకున్న నాధుడు లేడు కాబట్టి శివసాయి నగర్ లో ఉన్నటువంటి ప్రజలందరూ ముఖ్యంగా స్త్రీలు కూడా మన సమస్యలు మనమే పరిష్కరించుకోవాలని, మన కొరకు ఒక కమిటీ ఉంటే బాగుంటుంది అని నూతనంగా శివ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ను ఏకగ్రీవంగా శనివారం ఎన్నుకోవటం జరిగింది. ఈ కమిటీలో గౌరవ అధ్యక్షులుగా జి జగన్నాధరావు,అధ్యక్షుడి గా సిహెచ్ ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులుగా బి సింధు, ప్రధాన కార్యదర్శిగా బి శ్రీధర్,కోశాధికారిగా ఎం రామును ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. కార్యవర్గ సభ్యులుగా సిహెచ్ శ్రీనివాస రావు,సిహెచ్ సందీప్, డి లక్ష్మణరావు, ఎం సత్యవాణి, ఎం నాగబాబు, ఎ యువరాజు, ఎస్.కె రంజాన్ బీ, డి ధర్మయ్య,ఎం మోహన్, జి అశోక్ లను ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివ సాయి నగర్ కాలనీ యూత్, స్త్రీలు, ప్రజలందరూ పాల్గొన్నారు.

# రేషన్ కార్డులతో పేదలకు కడుపునిండా అన్నం

- అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ
- పంపిణీ చేసిన కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని స్థానిక 42 వ డివిజన్ లో ఉంటున్న అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డుల పంపిణీ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాల మేరకు డివిజన్లోని లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు అందజేసిన కార్పొరేటర్ పాకలపాటి విజయ నిర్మల శేషగిరి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత ప్రజల అవసరాలకు అనుగుణంగా ప్రజారంజకమైన పరిపాలన కొనసాగుతుందని అందులో భాగంగా ఎన్నో ఏళ్లుగా పెండింగ్లో ఉన్నటువంటి సమస్యను తీరుస్తూ అర్హులైన పేదవారికి నూతన రేషన్ కార్డులు ద్వారా సన్న బియ్యం అందించడం చాలా సంతోషంగా ఉందని కార్పొరేటర్ విజయ నిర్మల శేషగిరి తెలిపారు.ఈ కార్యక్రమంలోడివిజన్ కాంగ్రెస్ నాయకులు సమద్,సాదిక్, మహబూబ్,గౌస్,షోకత్,జాని,రాంబాబు,రమేష్,పర్వీన్నసీమ,రమాదేవి,విజయలక్ష్మి,రేషన్ డీలర్ కృష్ణమూర్తి,రమేష్,తదితరు పాల్గొన్నారు.

# యు.ఎస్.పి.సి ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆగస్ట్ 5న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

- ఖమ్మం జిల్లా యూటీఎఫ్ కార్యదర్శి గుగులోతు రామకృష్ణ



**బోనకల్,ఆగస్టు 02,(ప్రజాజ్యోతి):** ఆగస్టు 5వ తేదీన ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి ఖమ్మం కలెక్టరేట్ ఎదుట యు.ఎస్.పి.సి ఆధ్వర్యంలో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం నాడు జానకిపురం కాంప్లెక్స్ లో జరిగిన బోనకల్ చింతకాని ఉపాధ్యాయులు సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి గుగులోతురామకృష్ణ ఉపాధ్యాయలోకాన్ని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు ఉపాధ్యాయ సమస్యలు పరిష్కారం చేయాలని రాష్ట్రప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.ఈ సమావేశంలో టీఎస్ యుటిఎఫ్ చింతకాని నాయకులు పసుపులేటి పుల్లారావు ,కృష్ణారావు, అనిత, ఖాదర్ టీఎస్ యుటిఎఫ్ బోనకల్ మండల నాయకులు ఎం. నారాయణ, కే. వెంకటేశ్వర్లు పి .రాణి, జుబేదాబేగం, వీరరాజు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# బీజేపీ నాయకులు బిక్షపతి కుటుంబాన్ని పరామర్శించిన గల్లా సత్యనారాయణ



**బోనకల్,ఆగస్టు 02,(ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు బోళ్ల బిక్షపతి కుటుంబ సభ్యులను భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నాయకులు జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఇన్చార్జ్ గల్లా సత్యనారాయణ కుటుంబ సభ్యులతో కలిసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, బిక్షపతి తండ్రి బోళ్ల చిన్నలక్ష్మయ్య గురువారం మరణించడంతో బిక్షపతిని గల్లా సత్యనారాయణ పరామర్శించి ఓదార్చారు,ఈ సందర్భంగా గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ బోళ్ల బిక్షపతి తండ్రి గారు బోళ్ల లక్ష్మయ్య మరణం తనను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని, బోళ్ల బిక్షపతితో పాటు వారి కుటుంబంతో తనకు 20 సంవత్సరాల అనుబంధం ఉన్నదని,బోళ్ల చిన్న లక్ష్మయ్య ఎప్పుడు చూసినా చాలా ఆరోగ్యంగా ఉత్సాహంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొనే వారిని, అదేవిధంగా బోళ్ల చిన్న లక్ష్మియ్య వారి చిన్నతనంలో నాటకాల పైన ఉన్న శ్రద్ధతో శ్రీరాముని పాత్ర శ్రీకృష్ణుని పాత్ర పోషించారని,ఇప్పటికీ రామాయణం మహాభారతం గురించి ఈ తరం వారికి వివరిస్తూ ఉండేవారని, అటువంటి మంచి మనిషి ఆకస్మికంగా మరణించడం అత్యంత దిగ్భ్రాంతికి గురిచేసిందని,ఇటువంటి కష్ట సమయంలో వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకుంటూన్నట్లు తెలిపారు.ఆయన వెంట మండల బిజెపి నాయకులు ఉన్నారు.

# 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా రంగోలి పోటీ నిర్వహణ





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న 100 డేస్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా, నేడు తెలంగాణ మైనారిటీ గర్ల్స్ జూనియర్ కాలేజ్ & స్కూల్ వద్ద విద్యార్థులకు ప్రత్యేకంగా రంగోలి పోటీ నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకత,కళా నైపుణ్యాలు మరియు సంస్కృతి పట్ల గౌరవం పెంపొందించడమే ముఖ్య ఉద్దేశంగా మున్సిపల్ అధికారులు తెలిపారు. పలు ఆకర్షణీయమైన రంగోలీలు విద్యార్థుల చేతుల్లో కళాత్మకంగా మెరవగా, పాఠశాల అధ్యాపకులు, అతిధులు విద్యార్థుల ప్రతిభను అభినందించారు.ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థుల్లో సానుకూల దృక్పథాన్ని కలిగిస్తూ,సమాజ అభివృ ద్ధిలో భాగస్వాములుగా మారే అవకాశాలను అందిస్తాయని అధికారు లు పేర్కొన్నారు.ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కళను,క్రీడను, జ్ఞానాన్ని ప్రోత్సహించే దిశగా ఈ తరహా కార్యక్రమాలను యథాతథంగా కొనసాగించనున్నది.

# ఆక్రమణకు గురైన ఎన్ఎస్పి కాలువ

- అధికారులు స్పందించాలంటున్న గ్రామస్తులు



**బోనకల్,ఆగస్టు02,(ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని లక్ష్మీపురం గ్రామ రెవెన్యూ పరిధిలో గల ఆక్రమణకు గురైన ఎస్పీ కాలువ,ప్రభుత్వ డొంకను అధికారులు కలగజేసుకొని తిరిగి అందుబాటులోకి తీసుకురావాలని మండల తాసిల్దార్ మద్దెల రమాదేవికి బాధిత రైతులు వినతిపత్రం అందజేశారు,ప్రభుత్వ డొంక (సర్వే నెంబర్ 61,62,102, 103మధ్య)30 మీటర్ల వెడల్పు గల డొంకను అదే గ్రామానికి చెందిన కిలారు వెంకటేశ్వర్లరావు తండ్రి పెద్ద అనంతయ్య ఆ డొంకను ఆక్రమించుకొని పది మీటర్లకు కుదించడం చేసినట్లు బాధిత రైతులు పేర్కొంటున్నారు.అంతేకాకుండా డొంక పక్కనే గల సర్వేనెంబర్ 58,61 లో సుమారు తొమ్మిది ఎకరాల వ్యవసాయ భూమికి నీటిని పోనివ్వకుండా కాలువను పూర్తిగా పూడ్చి వేయడంతో గత కొన్ని సంవత్సరాలుగా పంటలు పండించుకోవడంలేదని వాపోయారు,ఇదే విషయమై సదరు రైతులు కిలారి వెంకటేశ్వర రావుని ప్రశ్నించగా పొంతనలేని సమాధానం చెబుతూన్నట్లు పేర్కొన్నారు.ఇప్పటికైనా రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసి ఆక్రమణకు గురైన డొంకను కూర్చి వేసిన ఎన్ఎస్పీ కాలువను తిరిగి రైతులకు అందుబాటులోకి తేవాలని వారు కోరుకుంటున్నారు.

**రైతు కిలారు వెంకటేశ్వర రావు వివరణ:**

ఇదే విషయమై రైతూ కీలారు వెంకటేశ్వరరావుని వివరణ కోరగా ఎనెస్పీ కాలువ,డోంకను ఆక్రమణ చేసినట్లు చేస్తున్న ఆరోపణలో వాస్తవం లేదని,ఒకవేళ తాను ఆక్రమణ చేసి ఉంటే రెవిన్యూ,ఇరిగేషన్ అధికారులు క్షేత్రస్థాయి పర్యటన చేసి రికార్డు ప్రకారం చర్యలు తీసుకోవడానికి తాను ఎటువంటి అభ్యంతరం తెలపడం లేదని తెలిపారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష



**కారేపల్లి, ఆగస్టు 2 ప్రజా జ్యోతి :** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా సింగరేణి మండలం పరిధిలోని పలు అంగన్వాడీ కేంద్రాలలో ఆ అంగన్వాడి పరిధిలోని సూపర్వైజర్ల ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్లు మాట్లాడుతూబిడ్డ పుట్టిన వెంటనే ముర్రుపాలు పట్టించాలి, కాన్పు జరిగిన వెంటనే సాధ్యమైనంత త్వరగా బిడ్డకు పాలు పట్టించాలి. ఈ ముర్రుపాలు తాగడం వలన బిడ్డకి వ్యాధి నిరోధక శక్తి ఎక్కువగా ఉంటుంది. జీవితాంతం ఆరోగ్యకరమైన సమస్యలు రావు, బిడ్డకు మొదటి టీకా అంటే ముర్రుపాలు పట్టించడమే. ముర్రుపాలు తాగించిన ప్రతి బిడ్డకి నిమోనియా, జలుబు, దగ్గు, నీళ్ల విరోచనాలు ఇలాంటివి తట్టుకొనే శక్తి ఎక్కువగా ఉంటుంది. ఆరు నెలల వరకు బిడ్డకు కేవలం తల్లిపాలే పట్టించాలి. ఆరు నెలల నిండిన తర్వాత బిడ్డకు అనుబంధ ఆహారం మొదలు పెట్టాలి అనుబందఆహారంతో పాటు తల్లిపాలను కూడా కొనసాగించాలి.బిడ్డకు పాలుపట్టే విధానం గురించి అవగాహన కలిగించారు.అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే బాలామృతం గుడ్లు తప్పనిసరిగా బిడ్డకు తినిపించాలి.గర్భిణీ స్త్రీలందరూ కూడా అంగన్వాడీ కేంద్రంలోనే భోజనం చేయాలని, ప్రతిరోజు ఐరన్ టాబ్లెట్లు వేసుకోవాలని నెల నెల ఆరోగ్య పరీక్షలు చేయించుకొని రక్తం తక్కువగా ఉన్న వారికి ఐరన్ సుక్రోజ్ ఇస్తారన్నారు. ప్రతి ఒక్కరు కూడా గవర్నమెంట్ హాస్పిటల్ లోనే డెలివరీ కావాలని తెలియపరిచారు.ఈ కార్యక్రమాలలో మండల పరిధిలోనిఐసిడిఎస్ సూపర్వైజర్ లు రాధమ్మ, గీతా బాయ్,ఎం రమణ, మాలతి కుమారి,ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు అంగన్వాడి టీచర్లు, ఆయాలు,పంచాయతీ కార్యదర్శులు,గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు వాకింగ్ చేయాలి

- ఖమ్మం నగర ప్రజలకు
- పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ పిలుపు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**వయసుతో నిమిత్తం లేకుండా ప్రతిరోజూ ఉదయం ప్రతి ఒక్కరు వాకింగ్ చేయాలని శనివారం పెవిలియన్ గ్రౌండ్ వాకర్స్ నగర ప్రజలకు పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఈరోజు శనివారం ఉదయం పెవిలియన్ గ్రౌండ్ నందు సీనియర్ నడక సాదకులు వాకింగ్, వ్యాయామం, ఓపెన్ జిమ్ లాంటి ఆసనాలు ముగించుకుని అందరూ కలసి ప్రస్తుత కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అనారోగ్య సమస్యలు విపరీతంగా పెరిగిపోతున్నాయని అనారోగ్య సమస్యల పరిష్కారానికి లక్షల రూపాయలు వెచ్చించి వైద్య శాలల చుట్టూ తిరుగుతూ ఇల్లు గుల్ల చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటువంటి అనారోగ్య సమస్యల పరిష్కారానికి ఏకైక మార్గం నడక వల్ల మాత్రమే సాధ్యం అవుతుందని సీనియర్ నడక సాదకులు చెబుతున్నారు. కరోనా వచ్చిన దగ్గర నుండి అనేక మంది గుండె పోటు లాంటి వ్యాధి భారీన పడి ప్రాణాలు కోల్పోతున్నారని అదేవిధంగా ముఖ్యంగా యువత చెడు వ్యసనాలకు బానిసలుగా మారి నిండు నూరేళ్ళ జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని అన్నారు. అటువంటి వారు సైతం చెడు వ్యసనాలకు దూరంగా ఉండి మోగా, వాకింగ్, జిమ్ లాంటివి చేయడం ద్వారా మంచి ఫలితాలు ఉంటాయని ప్రతి ఒక్కరు ఉదయం కష్టం అనుకోకుండా పైన తెలిపిన విధంగా పాటించాలని ఖమ్మం పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు ఖమ్మం నగర ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెవిలియన్ గ్రౌండ్ సీనియర్ నడక సాదకులు మంద వెంకటేశ్వర్లు, రావూరి శ్రీనివాస్,గంగవరపు వీరభద్రం,మేడికల్ వెంకట్, గాదె లక్ష్మి నారాయణ,పాటి శ్రీనివాస్,భాస్కర్ రెడ్డి,తమ్మినేని రంగారావు,వెంకట నారాయణ,నెల్లూరి అత్యుతరావు, గోళ్ళ రాంబాబు,తాళ్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## వివిధ క్షేత్ర ప్రదర్శనల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్న మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి

**పాలేరు ఆర్సీ ఆగస్టు02 ప్రజా జ్యోతి** కూసుమంచి మండలంలోని కేశవాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి వివిధ అంశాలపై క్షేత్ర ప్రదర్శనలు నిర్వహించారు.

**నేరుగా వరి విత్తే విధానం ...** కట్ట అనిల్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రమ్ సీడ్ ద్వారా నేరుగా వరి విత్తే విధానాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేరుగా విత్తే పద్ధతులైనటువంటి వెదజల్లడం, డ్రం సీడర్ లాగడం, సీడ్ కం ఫర్టి డ్రిల్లు పద్ధతులను అవలంబించడం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చని సూచించారు. ఈ పద్ధతుల ద్వారా విత్తనాలపై పెట్టే ఖర్చు సగానికి సగం తగ్గడంతో పాటు నాటు పెట్టేందుకు కూలీల ఖర్చు కూడా తగ్గుతుందని సుమారు ఎకరానికి రూపాయలు 7000 నుండి 8000 వరకు ఆదా చేయవచ్చని అంతేకాకుండా నాటు పెట్టే విధానం లేనందువలన పంట కాలం 10 నుండి 15 రోజులు ముందు గా వస్తుందని, కూలీల కొరత సమస్య ను కూడా అధిగమించవచ్చని తెలిపా రు. కావున అధిక సంఖ్యలో రైతులందరూ సులువైన ఈ పద్ధతులను అవలంబించి తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడిని సాధించవచ్చు అని పేర్కొన్నారు.





**నానో యూరియా వాడకంపై ప్రదర్శన...** కేశవాపురం గ్రామంలో ఇంటూరి పుల్లయ్య అనే రైతు యొక్క ప్రత్తి వ్యవసాయ క్షేత్రంలో స్ప్రేయర్ తో నానో యూరియా పిచికారి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి మాట్లాడుతూ సంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా వినియోగించడం వల్ల అనేక లాభాలు ఉన్నాయని తెలియజేశారు. సాధారణ యూరియాలో నత్రజని వినియోగ సామర్థ్యం 30 నుండి 40% కాగా నానో యూరియా పిచికారి చేయడం వల్ల 80 నుండి 85% వరకు నత్రజని వినియోగ సామర్థ్యం ఉంటుందని, నేరుగా మొక్క ఆకులపై పిచికారి చేయడం వల్ల తక్కువ మోతాదులో మొక్కకు అవసరమైన నత్రజనిని అందిస్తుందని, పర్యావరణం కాలుష్యం కాకుండా కాపాడుకోవచ్చని సూచించారు. నానో యూరియా, నానో డీఏపీలను కొన్ని రకాల పురుగు మందులతో కూడా కలిపి పిచికారి చేసుకోవచ్చని , ఈ విధంగా చేయడం వల్ల రైతుకి ఖర్చు కూడా ఆదా అవుతుందని , విచక్షణ రహితంగా పురుగుమందులు ఎరువులు వాడకుండా తగినంత మోతాదులో వినియోగించాలని, పర్యావరణ పరిరక్షణకు, నేల ఆరోగ్యాన్ని కాపాడేందుకు సహకరించాలని రైతులకు సూచించారు.

**భాస్వరం కరిగించే బ్యాక్టీరియా పై క్షేత్ర ప్రదర్శన...**కూసుమంచి మండలంలోని కేశవాపురం గ్రామంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి భాస్వరం కరిగించే బ్యాక్టీరియాపై నారు కట్టలు పి ఎస్ బి ద్రావణంలో ముంచే పద్ధతి గురించి క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భాస్వరం కరిగించు బ్యాక్టీరియాను వినియోగించడం వలన భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించి మొక్కకు అందుబాటులో స్థితిలోకి తీసుకురావడం జరుగుతుందని తెలియజేశారు. ఈ పి.ఎస్.బి ద్రావణాన్ని విత్తన శుద్ధి ద్వారా, నారుకట్టలు ముంచే పద్ధతి ద్వారా మరియు ప్రధాన పొలంలో పశువుల ఎరువుతో కలిపి చల్లడం ఈ మూడు పద్ధతుల్లో ఏదో ఒక పద్ధతిని అనుసరించి వినియోగించవచ్చు అని, తద్వారా భూమిలో పేరుకుపోయిన భాస్వరాన్ని కరిగించడమే కాకుండా భాస్వరం ఎరువులపై పెట్టే ఖర్చును కూడా తగ్గించుకోవచ్చు అని తెలియజేశారు. నారు కట్టలు ముంచే పద్ధతిలో 20 నుండి 25 లీటర్ల నీటిలో 500 మిల్లీలీటర్లు పిఎస్బి ద్రావణాన్ని కలిపి ఎకరానికి సరిపడే నారు కట్టలను 20 నిమిషాల పాటు ముంచిన తర్వాత నాటు వేసుకోవాలి, ప్రధాన పొలంలో వాడే విధానంలో 100 కేజీల పశువుల ఎరువులో ఒక లీటర్ పి ఎస్.బి ద్రావణాన్ని లేదా ఒక కేజీ పీ.ఎస్.బి పొడిని కలిపి చల్లుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారులు రవీందర్, సౌమ్య ప్రియాంక రైతులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ యాప్స్ ,సోషల్ మీడియా, మాదక ద్రవ్యాలు గంజాయి, వంటివి అరికట్టాలి

- ప్రభుత్వ హైస్కూల్ కు అనుబంధంగా ఇంటిగ్రేటెడ్ గర్ల్స్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలి
- దేశ భవిష్యత్తు విద్యార్థుల మీదే ఆధారపడి ఉంది
- ప్రముఖ లాయర్ మీసాల వెంకటేశ్వరరావు




**పాలేరు ఆర్సి ఆగస్టు 2 ప్రజా జ్యోతి :**పాలేరు డివిజన్ కూసుమంచి మండలంస్థానిక పాఠశాలలో భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) గంజాయి, బెట్టింగ్ యాప్స్, సోషల్ మీడియా, పై అవగాహన సెమినార్ జిల్లా కమిటీ సభ్యుడు శీలం ఉమేష్ అధ్యక్షతన ఈ సెమినార్ కి ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ లాయర్ మీసాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సోషల్ మీడియా, బెట్టింగ్ యాప్, మాదకద్రవ్యాలు ఒక వ్యసనంగా మారుతున్నాయని, ఎంతోమంది తమ విలువైన జీవితాలను కోల్పోతున్నారని, విద్యార్థులందరూ వీటి నుండి దూరంగా ఉండాలని అన్నారు. మద్యపానం ,డ్రగ్స్ , వంటివి మెదడుపై ప్రభావం చూపుతాయని, మంచి చెడు విచక్షణ కోల్పోయేలా చేస్తాయని, చివరికి ప్రాణాన్ని కూడా తీస్తాయని, ఎంతో విలువైన జీవితం వీటివలన నాశనం అవుతుందని అన్నారు. బెట్టింగ్ యాప్స్ కు విద్యార్థులు దూరంగా ఉండాలని ,రమ్మీ, ఏవియేటర్, మరియు ఏ ఇతర బెట్టింగ్ గేమ్స్ ఆడడం నేరమని, మొదట వినోదాన్ని కలిగించినప్పటికీ, క్రమంగా వ్యసనంగా మారతాయని తెలిపారు. తెలియని లింక్స్ క్లిక్ చేయొద్దని,తెలియకుండానే మన ఎకౌంట్లోని డబ్బులు సైబర్ నేరగాళ్లు తొంగిలిస్తారని విద్యార్థులు సోషల్ మీడియా అన్నోన్ లింక్స్ మాదకద్రవ్యాలు వంటి వాటిపై అవగాహనతో వాటికి దూరంగా ఉండాలని, అంతర్జాలాన్ని మంచి వైపే ఉపయోగించాలని తెలియజేశారు.ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్,తుడుం ప్రవీణ్ మాట్లాడుతూప్రభుత్వ హైస్కూల్లో 500 పైగా విద్యార్థినిలు చదువుకుంటున్న వాళ్ళందరి సరిపడా హాస్టల్ సౌకర్యాలు లేవని విద్యార్థుల సంఖ్య ఎక్కువ ఉన్న మండల కేంద్రంలో ఉన్న గర్ల్స్ హాస్టల్ ఒకటే ఉండడం వుంది విద్యార్థులకు హాస్టల్ సదుపాయాలు సరిపోవడం లేదని హైస్కూల్ కు అనుబందంగా ఇంటిగ్రేటెడ్ గర్ల్స్ హాస్టల్ ను ఏర్పాటు చేయాలని. అదేవిధంగా ఇప్పుడు సమాజంలో మాదకద్రవ్యాల వినియోగం మరియు సోషల్ మీడియా ద్వారా జరుగుతున్న ఆన్లైన్ బెట్టింగ్ యాప్స్ వినియోగం తీవ్ర సమస్యగా మారింది. ఈ రెండు అంశాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. మాదకద్రవ్యాల వినియోగం వల్ల ఆరోగ్యహానితో పాటు కుటుంబ జీవితం దెబ్బతింటోంది. అదే విధంగా, బెట్టింగ్ యాప్స్ వలన ఆర్థిక నష్టం, మానసిక ఒత్తిడి, వ్యసనం పెరిగిపోతున్నాయి సైబర్ క్రైమ్‌లు, మానసిక ఆందోళనలు మరియు వ్యసనాల నివారణకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజం బాధ్యతగా వ్యవహరించాలి. యువతకు అవగాహన కల్పించడమే మార్గం. ప్రతిఒక్కరూ "డ్రగ్స్ కి నో, డిజిటల్ వ్యసనాలకు బై" అనే నినాదంతో ముందుకు రావాలి వారు అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యుడు గాద వరుణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు జ్ఞానేశ్ ,ఆర్య, వేణు, విశ్వతేజ, అజయ్, రాము, మణికంఠ, ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కూసుమంచి రైతు హృదయాభిమానానికి నిదర్శనం

**పాలేరు ఆర్సీ ఆగస్టు 02 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలం నర్సింహులగూడెం గ్రామానికి చెందిన ఓ రైతు తన పొలంలో అరుదైన విధంగా అభిమానాన్ని వ్యక్తం చేశారు. నారు కట్టలతోనే పీ.ఎస్.ఆర్ అక్షరాలను రూపొందించి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పట్ల తన అనురాగాన్ని తెలియజేశారు.పొలంలో మట్టిలో మునిగి కష్టాలు భరిస్తూ పంటను పెంచే రైతు హృదయంలో చోటు దక్కింది పొంగులేటి పేరు. తన ప్రేరణగా భావించే నాయకుడి అక్షరాలను నారు కట్టలతో రాసి తన అభిమానాన్ని వినూత్నంగా ప్రతిబింబించాడు.రైతు హృదయాల్లో ఇంత స్థానం సంపాదించడం పొంగులేటి ప్రజాప్రియతకు నిదర్శనం అని గ్రామస్థులు అభినందించారు.

